## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**డీఈవో రామారావు**



మాట్లాడుతున్న డీఈవో రామారావు

డోర్నకల్, జనవరి 11: పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రామారావు అన్నారు. గురువారం ముల్కలపల్లి, కన్నెగుండ్ల జడ్పీహెచ్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా ప్రకారం చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 46మంది విద్యార్థుల ప్రతిభను సబ్జెక్ట్ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత చదువులో వెనబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మండల నోడల్ అధికారి అంగోత్ లక్ష్మా, హెచ్ఎం రుక్మాంగదరావు, ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రమాదేవి పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట, జనవరి 11: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు రమేశ్‌రెడ్డి, సురేశ్, శ్రీశైలం, వీరన్న, మధు తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమ దందాను అరికట్టాలి

**సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రామచంద్రూనాయక్**



సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్

నర్సింహులపేట, జనవరి 11: ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి, దోపిడీని అరికట్టాలని ప్ర భుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ టే కుల సుశీలాయాదగిరిరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు యాసంగికి సాగునీరు అదేలా చర్యలు తీసుకోవాలని, కొమ్ములవంచ ఆనకట్ట షెటర్లకు మరమ్మతులు చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు అందించాలని, నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని, రైతుబంధు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని, ఎస్సారెస్పీ ఉప కాల్వల్లో పూడిక తీయించాలంటూ పలువురు సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పలువురు ప్రజా ప్రతినిధులు ఐబీ అధికారి తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఇక్కడే ఉంటూ సమస్యలు పరిష్కరించకపోవడమేంటని ప్రశ్నించారు. రైతులు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడి, లాభాలనిచ్చే ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలన్నారు. పెద్దనాగారం పశు వైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ సమయపాలన పాటించడం లేదని, అతడిపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు నింపే సమయంలో ఐబీ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, అవరమైతే తాను కూడా వస్తానన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పార్టీలతో ఎలాంటి సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గొర్రెలకు డీడీలు తీసిన లబ్ధిదారులకు డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పశువైద్యాధికారికి సూచించారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించాలని గోర్‌సేవ జిల్లా అధ్యక్షుడు సందేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. జడ్పీటీసీ సంగీత, వైస్ ఎంపీపీ దేవేందర్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు రవి, వెంకటేశ్వర్లు, మధురెడ్డి, హోలి, సోంలాల్, పాండు, శిరీష, నర్సింగ్‌నాయక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆదాయ పన్ను చెల్లింపుపై అవగాహన ఉండాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : ఆదాయ పన్ను చెల్లింపు విషయంలో అధికారులు, ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వ అధికారి, జిల్లా ఇన్‌చార్జి సునీల్‌కుమార్‌మిశ్రా మాధివి అన్నారు. గురువారం కలెక్టరేట్ కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో డీడీవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలు విషయంలో అధికారులు తీసుకునే జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా ఖజానా శాఖ అధికారి నాగన్నదొర, నర్మద, సుబ్బారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## పాఠశాలకు విరాళం..

కురవి, జనవరి 11: కాంపెల్లి జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిమిత్తం సాయంత్ర వేళ స్నాక్స్, బిస్కెట్స్‌కు కాంపెల్లి గ్రామానికి చెందిన ఉద్యోగుల సంఘం కన్వీనర్ బొందిలి వెంకన్న (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) గురువారం రూ.12వేలు విరాళంగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట రమేశ్, బొందిలి వెంకన్న, ఉపాధ్యాయులు శంకర్, వజ్రకుమారి, శాంత కుమారి, సోమేశ్వర్‌కుమార్, రమేశ్, విష్ణు, ప్రశాంతి పాల్గొన్నారు.

## సమయాన్ని వృథా చేయొద్దు

కురవి, జనవరి 11: విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కురవి ఆశ్రమ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు డీపీఎస్ శర్మ సూచించారు. గురువారం కురవి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి 10 జీపీఏ సాధించాలన్నారు. హెచ్‌డబ్ల్యూవో పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, లెనిన్, రవి, మంగీలాల్, కరంచంద్, గోవర్ధన్ పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వోడపల్లి ఉమ**, W/o : మధు, **వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 3-33/1, మరిపెడ, మండలం : మరిపెడ, జిల్లా : మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** పురపాలక సంఘం మరిపెడ, మండలం మండల పరిషత్తు మరిపెడ, జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మరిపెడ రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 500/అ మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం : 110.00 చ॥గ॥లు సమము 91.97 చ॥మీ॥లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు, ఏ వార్డు బ్లాక్‌కు చెందినదికాదు. **డాక్యుమెంట్ నెం. 1549/2021**గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: అమ్మినవారి స్థలం, **పడమర** : అమ్మినవారి స్థలం, **ఉత్తరం** : 20 ఫీట్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : పానుగోతు దస్లీ భూమి.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## ఆందోళన అవసరం లేదు



పోషకాహార కిట్లను అందిస్తున్న డీఎంహెచ్‌వో

కేసముద్రం, జనవరి 11: టీబీ సోకినంత మాత్రాన భయపడాల్సినవసరం లేదని జిల్లా వైద్యాధికారి అంబరీష్ అన్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరసాని రాంమోహన్‌రెడ్డి తల్లి సుగుణమ్మ జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గురువారం టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే టీబీ పరీక్ష చేయించుకోవాలన్నారు. డాక్టర్లు సుధీర్‌రెడ్డి, మురళీధర్, కిశో ర్, శ్రావణ్, శివరాం, శ్రీకాంత్, హెల్త్ ఆఫీసర్స్ కృష్ణార్జునరావు, శ్రీనివాస్, రాజు, పురుషోత్తం పాల్గొన్నారు.

## దళితబంధు డబ్బులు విడుదల చేయాలి

కేసముద్రం, జనవరి 11 : దళితబంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని మిట్ట గడుపుల మహేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేశారని, ఎన్నికల కోడ్ కారణంగా నిధులు విడుదల చేయలేదన్నారు. మందుల కృష్ణమూర్తి, వీ ఏలియా, మంద మహేశ్, మంద ప్రవీణ్, శ్రీకాంత్, సుధాకర్, పీ వీరన్న, సురేశ్, శ్రీనివాస్, డీ విద్యాసాగర్, సారం గం, ప్రవీణ్‌కుమార్, ఉపేందర్, కొమ్ము వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గార్ల, జనవరి 11: అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందజేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం ఆయన గార్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు ఎలాంటి పైరవీలు ఉండవని, అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. అనంతరం అంజనాపురం గ్రా మంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రనమంలో జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, ఎంపీటీసీ పసుపులేటి సుజాత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, ఎంపీటీసీ ఎం వెంకట్‌లాల్, తహసీల్దార్ స్వా తిబిందు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆరుగ్యారెంటీలు అమలు చేయడమే లక్ష్యం

చిన్నగూడూరు: ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని పార్టీ జిల్లా కార్యదర్శి వీ కృష్ణారెడ్డి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రామచంద్రునాయక్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నగేశ్, నాయకులు భిక్షపతి, జీవన్, ఆదాం, అనిల్, రాజేందర్‌రెడ్డి, మోహన్, జహంగీర్ ఉన్నారు.

## కమ్యూనిస్టులు పేదలకు అండగా నిలవాలి

కురవి, జనవరి 11 : కమ్యూనిస్టులు పేదలకు అండగా నిలవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం కురవి మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం దూదికట్ల సారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, బీజేపీ అనుసరిస్తున్న విధానాన్ని సీపీఐ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదన్నారు. మండల కార్యదర్శి రాజన్న, నాగేశ్వరావు, సమ్మయ్య, వెంకన్న, తురక రమేశ్, సత్యం, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు పవన్**, S/o : **రెడ్య (లేట్)**, **వయస్సు** : 23 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : సక్రం నాయక్ తండ, కాంపెల్లి (సీరోల్), మండలం : సీరోల్, జిల్లా : మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితీ కాంపెల్లి, మండలం, మండల పరిషత్తు సీరోల్ (పూర్వము : కురవి), జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల కాంపెల్లి రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 286/B/2/1/1 మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణము : 363.00 చ॥గ॥లు సమము : 303.51 చ॥మీ॥లు, సదరు స్థలములో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. Location : Kampelli, **డాక్యుమెంట్ నెం. 13873/2023**గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: బి.రవి గారి గృహము, **పడమర** : బానోతు అచ్చమ్మ (దాత) గారి స్థలము, **ఉత్తరం** : బి.కేశమల్లు గారి స్థలము, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542



హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులు

## ప్రజల పక్షాన పోరాడుతాం

దంతాలపల్లి, జనవరి 11 : ఓటమికి కుంగిపోకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజల ప క్షాన పోరాడుతామని జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో గురువారం నిర్వహించిన మహబుబాబాద్ పార్లమెంటరీ సమావేశానికి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దంతాలపల్లిలో వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ పార్టీలో ఉన్న వారు ఓటమికి కృంగిపోయే నాయకులు కాదన్నారు. ప్రజల తీర్పును స్వాగతిస్తూ మరింత ఉత్సాహంతో పనిచేసి ఎంపీ, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఎస్ రాము, పార్టీ మండలాధ్యక్షుడు ధర్మరాపు వేణు, నాయకులు మల్లారెడ్డి, గౌతమ్‌రెడ్డి, రమణరెడ్డి, వెంకన్న, కృష్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవరావు, వెంకట్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సోమ్లానాయక్, వెంకన్న, ఉమేశ్, వెంకన్న, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లును అమ్మిన కొడుకు

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తల్లి**

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు, జనవరి 11 : సొంత కొడుకే తల్లి నివాసముంటున్న ఇల్లును వేరే వ్యక్తులకు అమ్మిన ఘటన జిల్లాలోని నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. ఆలే రు గ్రామానికి చెందిన సంగా రాజేశ్వరి భర్త సూ రయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యం తో మృతిచెందాడు. ఆమె పెద్ద కొడుకు సంగా శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. తల్లి రాజేశ్వరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆమె ఉంటున్న ఇంటిని వేరే వ్యక్తులకు అమ్మి, వారి పేర రిజిస్ట్రేషన్ కూడా చేయించాడు. తన ఇల్లు తనకు ఇప్పించి, కొడుకు శ్రీనివాస్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజేశ్వరి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.

**ఉద్దేశపూర్వకంగానే నాపై దుష్ప్రచారం: సంగా శ్రీనివాస్**

అప్పులు తీర్చుకునే నేపథ్యంలో నా ఇంటిని వేరే వారికి అమ్మి వారికి అప్పగిస్తుంటే అడ్డుపడి నా కుటుంబం ఉద్దేశపూర్వకంగానే నాపై దుష్ప్రచారం చేస్తున్నది. భూ పంపకాల్లో నా కుటుంబ సభ్యులందరి అంగీకారంతో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామంలోని ఇల్లును నా పేర రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఈ క్రమంలో అప్పులు కావడంతో ఆ ఇల్లును వేరే వారికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయించాను. ఆ ఇంటిని కొనుగోలుదారులకు అప్పగించకుండా నా సోదరుడు సంగ వేణు, సోదరి కీర్తి కవిత నా తల్లిని ప్రేరేపించి నన్ను బెదిరింపులకు గురిచేస్తున్నారు. కుటుంబసభ్యులందరు ఏకమై ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..

నెల్లికుదురు, జనవరి 11 : మండల కేంద్రంలోని నెల్లికుదురు ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎప్పుడు ముందుంటుందన్నారు. మండలంలోని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యూపీపీ-టీఎస్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడులక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హత ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు 2023 నవంబర్ వరకు మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరుగా అర్హులన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసే వారు ఈ నెల 20, 21న పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## వృథాగా పోతున్న శ్రీరాంసాగర్ నీరు



గండిపడి వృథాగా పోతున్న నీరు

పెద్దవంగర, జనవరి 11 : మండలంలోని కొరిపెల్లి-మోత్యాతండా జీపీల మధ్యలో టీక్యాతండా సమీపంలోని శ్రీరాంసాగర్ ఉప కాల్వలకు గండిపడింది. నీరంతా వృథాగా పోతున్నది. అయినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయకట్టు పరిధిలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 8న శ్రీరాం సాగర్ జలాలను విడుదల చేయగా, అవి డీబీఎం-63 ఉప కాల్వ ద్వారా మండలంలోని కొరిపెల్లి, వడ్డెకొత్తపల్లి, పోచారం గ్రామాల్లో పారుతుంది. కాగా, కొరిపెల్లి శివారులోని టీకే తండా సమీపంలో కాల్వకు గండిపడి నీరంతా వృథాగా పోతున్నది. దీంతో దిగువన ఉన్న వడ్డెకొత్తపల్లి, పోచారం గ్రామ రైతులు నీళ్లు రాక ఇబ్బందిపడుతున్నారు. ఉపకాల్వలో పిచ్చి మొక్కలు దట్టంగా ఉండి నీళ్లు కిందికి వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకొని మరమ్మతు పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కాల్వకు గండిపడడంతో దిగువనే ఉన్నా టీక్యా తండాకు చెందిన బానోత్ బాలాజీకి చెందిన మూడు ఎకరాల నాటు నీటిలో మునిగి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో బుధవారం జరిగిన సౌత్‌జోన్ సాఫ్ట్‌బాల్ సీనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో మండలంలోని వీఎస్ లక్ష్మీపురం విద్యార్థులు ఏ దీపిక, బీ వైష్ణవి ప్రతిభకనబరిచి జాతీయస్థాయి ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరావు, ప్రేమ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ పర్కాల వెంకన్న, వార్డుమెంబర్లు అభినందించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తుంగర్ శ్రీకంత్**, S/o : **బ్యాల్ సింగ్**, **వయస్సు** : 25 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 5-2-63/1, యాదవ్ నగర్, డోర్నకల్, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** పురపాలక సంఘం డోర్నకల్ మండలం, మండల పరిషత్తు డోర్నకల్, రెవిన్యూ జిల్లా : మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్, మహబూబాబాద్ వారి పరిధిలో గల డోర్నకల్ మున్సిపాలిటిలోని డోర్ నెం. 5-2-63/1, ఆర్.సి.సి. బిల్డింగ్ విస్తీర్ణం : 382.00 చ॥ఫీట్లు, గృహముతో సహా మొత్తం ఖాళీ స్థల విస్తీర్ణం : 127.00 చ॥గ॥లు, సమము : 106.18 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 1305/2021**గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: కొమురయ్య గృహము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : మల్లయ్య గృహము, **దక్షిణం** : క్రిష్ణా గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తాం..

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట గడ్డ పై గులాబీ జెండాను ఎగరేస్తామని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మానుకోట పార్లమెంట్ స్థాయి సమావేశంలో ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. మానుకోటలో బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామన్నారు.

# రెడ్యాతోనే నియోజకవర్గ అభివృద్ధి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్

చిన్నగూడూరు, జనవరి 11 : డోర్నకల్ అభివృద్ధి ప్రధాత మాజీ ఎమ్మెల్యే రెడ్యాతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని బీఆర్ఎస్ నాయకుడు చెక్కల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని గుండం రాజుపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుండంరాజుపల్లి గ్రామంలో ఏ వీధిలో చూసినా సీసీ రోడ్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు పలు అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయన్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేసి, గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన మాజీ ఎమ్మెల్యేతోనే కొనసాగనున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు కాగితపు శ్రీను, శ్రీంకర్, బాలపాల శ్రీనివాస్, వెంకన్న, శ్రీశైలం, యాకన్న, శ్రీను, వెంటాద్రి, శంకర్, సంజీవ ఉన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : అర్హత గల పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సుంకరి వీరయ్య కోరారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని 255 సర్వే నంబర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పుడు పేదలు గుడిసెలు వేసుకుంటే అక్రమ కేసులు బనాయించి బైండోవర్ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీ నాగయ్య, సాదుల శ్రీనివాస్, సోమయ్య, ఆకుల రాజు, వెంకన్న పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

గూడూరు, జనవరి11: మండల కేంద్రంలో మరిన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో 50వేల వరకు జనాభా ఉందని, మరో నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందులను తొలగించాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న ఆధార్ కేంద్రంలో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సంఘం మండల కన్వీనర్ తాటి అరుణ్ కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెద్దవంగర, జనవరి 11 : మండలంలోని పోచారం గ్రామానికి చెందిన కూకట్ల సోమక్క ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎం శ్రీనివాస్, కే వీరన్నయాదవ్, సారయ్య, శంకర్‌నాయక్, సతీశ్, మల్లేశ్, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **SALLURI MANJULA RANI** (New Name), previously called **KARUPOJU MANJULA RANI** (Old Name), and R/o. H.No. 40-1-74, Mamnoor, Near: IOB Bank, Khila Warangal Mandal, Warangal Dist.- 506166, T.S., India. and solemnly declare.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## ఆర్జేడీ తనిఖీ..

కురవి, జనవరి 11: కురవి జడ్పీహెచ్ఎస్‌కు గురువారం ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమల వుతున్న ఉన్నతి కార్యక్రమం, ఉన్నతి డైరీలు, రికార్డులు, బేస్ లైన్ పరీక్ష పత్రాలు, ఎఫ్ఏ-3, ఎఫ్ఏ-4 పేపర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థుల మార్కుల రిజిస్టర్లను పరిశీలించారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. ప్రతి యూనిట్‌పై రివ్యూ, స్లిప్ టెస్టులు నిర్వహించి వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.

### సమయపాలన పాటించాలి

డోర్నకల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి సూచించారు. గురువారం ఆయన చిల్కోడు జడ్పీహెచ్ఎస్‌లో ప్రైమరీ లెవల్ కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం బొడ్రాయి తండా యూపీఎస్ పాఠశాలను పరిశీలించారు.

# వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రైతులు, కూలీలు

గూడూరు, జనవరి11: వ్యవసాయంపై విద్యార్థులకు క్షేత్రస్థాయి ప్రదర్శనతో ఓ ఉపాధ్యాయుడు గురువారం అవగాహన కల్పించారు. మండలంలోని పాటిమీదితండా ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో తెలియజేయడం, రైతులు ఏవిధంగా వ్యవసాయం చేస్తున్నారో తెలియజేసేందుకు గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. రైతులు, కూలీలతో నాట్లు వేయడం, కలుపుతీయడం, ఇతర పనుల గురించి ఉపాధ్యాయుడు గోపినాథ్ పిల్లలకు వివరించారు.

## మైనార్టీ సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : అవుట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ విషయంలో అవకతవకలకు పాల్పడిన జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావుపై వెం టనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ మై నా ర్టీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఇంతి యా జ్, నదీమ్‌ఖాన్ కోరారు. గురువారం ప ట్టణంలోని ఓసీ క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తొర్రూరు మైనార్టీ పాఠ శాలలో నసీమా వంట మనిషిగా పనిచేస్తున్న ది. తన ఆరోగ్యం బాగాలేదని వంటసెక్షన్ కా కుండా ఇతర డ్యూటీ వేయాలని ఉన్నతాధికారులు చెప్పినా జిల్లా మైనార్టీ అధికారి తన ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అవుట్ సోర్సింగ్ పోస్టులను భర్తీ చేస్తున్నారని, దీంతో అర్హత ఉన్నవారు అవకాశాలను కోల్పోతున్నారన్నారు. విచారణ జరపాలని కోరారు.

# పాఠశాలలో స్వయంపాలన



కేసముద్రం: స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు



చిన్నగూడూరు: ఉపాధ్యాయులతో విద్యార్థులు

కేసముద్రం: మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉ పాధ్యాయులై పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా హరిణి, డీఈవోగా మహేశ్, ఎంఈవోగా శ్రీహరిషిని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరేందర్ ఉపాధ్యాయులు ఏ కాంబ్రం, చీకటి వెంకట్రామనర్సయ్య, సదానం దం, రోజారాణి, భిక్షపతి, రత్నమాల, రాజేంద్రాచారి, బాలశౌరిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాము, బల రాం, జ్యోతిలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నగూడూరు హైస్కూల్‌లో

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక్క రోజు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా సాత్విక్, హెచ్‌ఎంగా గంగోత్రి, పీఈటీగా త్రిష నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందన్నారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహమాన్, నాగేశ్వర్‌రావు, సతీశ్, శ్రీనివాస్‌రెడ్డి, కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా దుగ్యాల తృతీయ వర్ధంతి

తొర్రూరు, జనవరి 11: మాజీ శాసన సభ్యుడు దుగ్యాల శ్రీనివాస రావు మూడో వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక విశ్రాంతి భవనం ఎదుట దుగ్యాల శ్రీనివాస్‌రావు చారిటుబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేశం ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించేందుకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. లక్ష్మణ్, వెంకన్న, శ్రీను, రాజు, మధు, రవి, దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## మహనీయుల సేవలు చిరస్మరణీయం

గూడూరు, జనవరి11 : సంఘ సేవకులు సావిత్రీబాయి, షేక్ ఫాతిమా సేవలు చిరస్మరణీయమని ఐసీడీఎస్ సీడీపీవో నిలోఫర్ అజ్మీన్, భాంసెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరన్న అన్నారు. గురవారం మండల కేంద్రంలోని సీడీపీవో కార్యాలయంలో అంగన్‌వాడీలను సావిత్రీబాయి, షేక్ ఫాతిమా జయంతి సందర్భంగా సన్మానించారు. బీంసెఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.